క్లుప్తంగా

బాలల ఆరోగ్యంతోనే దేశ సౌభాగ్యం



ర్యాలీ నిర్వహిస్తున్న ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు

సింథియా: బాలలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు పరిధి క్రాంతినగర్‌లో సెయింట్ ఆన్స్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్-1 ఆధ్వర్యంలో బాలల హక్కులు-ఆరోగ్యంపై అవగాహన ర్యాలీని ప్రారంభించారు. బాల కార్మిక వ్యవస్థ, బాలల అక్రమ రవాణా, బాలలపై హింస తదితర అంశాలను ప్రస్తావిస్తూ వలంటీర్లు ర్యాలీ చేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో కలిసి పౌష్టికాహారం, సౌర కుటుంబం అనే అంశాలపై నాటికలు ప్రదర్శించారు. జాతీయ సేవా పథకం యూనిట్-3 ఆధ్వర్యంలో 62వ వార్డు త్రినాథపురంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ర్యాలీలో ప్రముఖ రచయిత కె.సత్తి రాజు, గ్రంథాలయాధికారి అజయ్‌కుమార్ ప్రారంభించారు. ఒత్తిడిని తట్టుకునే మార్గాలపై అధ్యాపకురాలు బి.శాంతి ప్రసంగించారు.

పేదలకు అన్నదానం



పేదలకు ఆహారం పొట్లాలు అందజేస్తున్న గొల్లమూల అప్పారావు

కంచరపాలెం: మహనీయుల అడుగుజాడల్లో పేదలకు పట్టెడన్నం పెట్టడమే వారికి నిజమైన నివాళులర్పించడమని దళిత సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమూల అప్పారావు అన్నారు. సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకల్లో భాగంగా కంచరపాలెం దళిత సేన ఆధ్వర్యంలో బుధవారం అన్నార్తులకు ఆకలి తీర్చే కార్యక్రమం నిర్వహించారు. కంచరపాలెం ఫ్లైఓవర్ వంతెన, జ్ఞానాపురం రైల్వే స్టేషన్ రహదారిలో అనాథలకు ముఖ్య అతిథి అప్పారావు పండ్లు, రొట్టెలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుచ్చ కామేశ్వరరావు, తాటిపూడి సీతారామ్, చింతల మల్లికార్జునరావు, లంకా రామారావు, పట్నాల ఝాన్సీ, గొల్లమూల మీనా, రాంజీ అభ్యుదయ సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడి మృతి



వృద్ధుడి మృతదేహం

గోపాలపట్నం: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వృద్ధుడు కేజీహెచ్‌లో మృతి చెందాడు. ఎయిర్‌పోర్టు పోలీసులు తెలిపిన వివరాలు .. ఈ నెల 2న సాయంత్రం ఎన్ఏడీ ఫ్లైఓవర్ బ్రిడ్జ్ దిగువ మర్రిపాలెం వెళ్లే దారిలో వృద్ధుడికి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గాయాల పాలయ్యాడు. దీంతో 108 వాహనంలో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. వీఆర్‌వో సాయి భారతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎయిర్‌పోర్టు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ వృద్ధుడిని ఎవరైనా గుర్తిస్తే ఎయిర్‌పోర్టు సీఐ 9440904350, ఎస్ఐ 83310 41645 నంబర్లకు సమాచారమివ్వాలని కోరారు.

ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించుకోవాలి

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను మానుకోవాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో 1126వ రోజు పలు విభాగాల కార్మికులు పాల్గొన్నారు. నాయకులు మాట్లాడుతూ దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను అమ్ముకుంటూ పోతే దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అవుతుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.

అడుగడుగునా నీరాజనం

- ఎర్నిమాంబ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఆనంద్‌కుమార్
- 'పశ్చిమ'లో ఎన్నికల శంఖరావం



ఎర్నిమాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్ తదితరులు



40వ వార్డులో ఆనంద్‌కుమార్‌కు సాదర స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు, ప్రజలు

కంచరపాలెం: వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల శంఖారావం పూరించారు. జ్ఞానాపురంలోని ఎర్నిమాంబ అమ్మవారి ఆలయంలో పూజలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అమ్మవారికి ఆనంద్‌కుమార్, చిన్ని దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. అనంతరం ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో చూపిస్తానని చెప్పారు. కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్ల రమాకుమారి, 57వ వార్డు కార్పొరేటర్ ముర్రు వాణి, నాయకులు ఆడారి శ్రీను, కొణతాల నర్సింగరావు, పల్లా ఎర్నికుమార్ యాదవ్, శ్యామ్‌కుమార్, చుక్క ప్రసాదరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40వ వార్డులో బ్రహ్మరథం

సింథియా: ఎన్నికల ప్రచారంలో భాగంగా 40వ వార్డులోకి అడుగుపెట్టిన ఆనంద్‌కుమార్‌కు వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా నీరాజనం పలికారు. ఆత్మీయంగా ఆహ్వానించారు. అంతకుముందు ఏకేసీకాలనీలోని నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గడప గడపకు వెళ్లి ప్రజలను ఆత్మీయంగా పలకరిస్తూ ఫ్యాను గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఆనంద్‌కుమార్‌కు మహిళలు మంగళ హారతులతో నీరాజనాలు పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి, నాయకులు మళ్ల ధనలత, కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యం



వెంకటాపురంలో కార్యకర్తలతో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు కోరారు. వెంకటాపురం మూడు గుడుల వద్ద బుధవారం సాయంత్రం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమంలో ఎన్నికల ప్రచారం మొదలైందని తెలిపారు. గురువారం సాయంత్రం 4 గంటలకు 92వ వార్డు మేహాద్రి గెడ్డ కాలనీ శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తామని, కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ పాల్గొంటారని చెప్పారు. కార్యకర్తలు, గృహ సారథులు నాయకులు స్వచ్ఛందంగా పాల్గోవాలని పిలుపునిచ్చారు. సమావేశంలో వైఎస్సార్‌సీపీ 91, 92 వార్డుల అధ్యక్షులు గుణిశెట్టి శ్రీనివాసరావు, అప్పలస్వామి నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జి గేదెల మురళీ కృష్ణ, బండారు వరలక్ష్మి, ఆర్పీలు, కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

91వ వార్డులో రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

గోపాలపట్నం: జీవీఎంసీ 91వ వార్డు బుచ్చిరాజుపాలెం గవర వీధిలో సెంటు ఇంటి స్థలం లబ్ధిదారులకు జీవీఎంసీ కో-ఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు పట్టాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతీ పేదవాడికీ సొంత ఇల్లు ఉండాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఈ బృహత్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి ఈ విధంగా చేయలేదన్నారు. అనంతరం లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మళ్ల రామారావు, దొడ్డి రామచంద్రరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యం

- రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి
- ప్రత్యేక శిబిరంలో 375 మందికి వైద్య పరీక్షలు



ఎంపీ వైవీ సుబ్బారెడ్డిని సత్కరిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, మాజీ ఎంపీ బొత్స ఝాన్సీ



కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ఆరిలోవ: మహిళల ఆరోగ్యమే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ ధ్యేయమని రాజ్యసభ సభ్యుడు, ఆ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం గురజాడ కళా క్షేత్రంలో వైఎస్సార్‌సీపీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కిమ్స్, మెడికవర్ సంయుక్తంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 375 మందికి వైద్య పరీక్షలు చేసి, అవసరమైన మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ మహిళల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని తమ ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, మాజీ ఎంపీ, పార్టీ విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి బొత్స ఝాన్సీలక్ష్మి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మహిళల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని అందుబాటులో ఉండేలా వార్డుల్లో ఆస్పత్రులు ఏర్పాటు చేశారన్నారు.

ఈ సందర్భంగా నైట్ షెల్టర్లు అయిన టీఎస్సార్ కాంప్లెక్స్, భూపేష్‌నగర్, పెదవాల్తేరులో రెడ్‌క్రాస్ సొసైటీకి మూడు వాటర్ ఫిల్టర్లు అందజేశారు. అనంతరం రాజ్యసభ సభ్యుడు వైవీవి సుబ్బారెడ్డిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు జియాని శ్రీధర్, కట్టమూరి సతీష్, పార్టీ ఉత్తర, పశ్చిమ నియోజకవర్గాల సమన్వయకర్తలు కె.కె.రాజు, ఆడారి ఆనంద్‌కుమార్, మెప్మా ఎండీ విజయలక్ష్మి, జీవీఎంసీ ప్రాజెక్ట్ ఆఫీసర్ పాపునాయుడు, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో వైద్యానికి భరోసా



వైద్య శిబిరంలో సేవలను పరిశీలిస్తున్న గోపాలకృష్ణ, తదితరులు

గోపాలపట్నం: జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంతో పేదల వైద్యానికి భరోసా లభించిందని వైఎస్సార్‌సీపీ 89వ వార్డు క్లస్టర్ అధ్యక్షుడు అయితంశెట్టి రేణుకా గోపాలకృష్ణ అన్నారు.

చంద్రనగర్‌లో బుధవారం నిర్వహించిన సురక్ష వైద్యశిబిరాన్ని ఆయన సందర్శించారు. పలువురితో మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వైద్యాన్ని మనకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. కనీసం అంబులెన్స్ కూడా రాని గ్రామంలో ఆస్పత్రి కట్టించారని వివరించారు. యల్లపువానిపాలెం పట్టణ ఆరోగ్య కేంద్రం వైదుడు వికాస్ ఆధ్వర్యంలో 250 మందికి వైద్య పరీక్షలు చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గవర నాయుడు, యూత్ ప్రెసిడెంట్ కిమిడి చరణ్, పి. విజయ్, బొజ్జ గణేష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల తర్వాత టీడీపీ ఖాళీ



పార్టీలో చేరిన వారితో ఆడారి ఆనంద్‌కుమార్, పార్టీనాయకులు

- సీఎం జగన్ పాలనను మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరుతున్న జనం
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్
- టీడీపీ, జనసేన కార్యకర్తల చేరిక



జనతాకాలనీ వద్ద జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల ఆశాజ్యోతి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్న సీఎం జగన్ పాలనను మెచ్చి ప్రజలు స్వచ్ఛందంగా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారన్నారు. 2024 ఎన్నికల అనంతరం తెలుగుదేశం పార్టీ మొత్తం ఖాళీ అయిపోతుందని పేర్కొన్నారు. 58వ వార్డు పిలకవానిపాలెం ప్రాంతం నుంచి టీడీపీకి చెందిన మహిళలు, జనసేన పార్టీకి చెందిన యువకులు బుధవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. వ్యవసాయ మార్కెటింగ్ బోర్డు డైరెక్టర్ చుక్క వరలక్ష్మి సమక్షంలో పార్టీలో చేరిన సుమారు 50 మందికి ఆడారి ఆనంద్‌కుమార్ కండువాలను కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆడారి మాట్లాడుతూ జగన్ అనే శక్తిని గద్దె దించేందుకు పలు పార్టీలు జత కట్టి ప్రయత్నిస్తున్నాయని, వారి యత్నాలను వచ్చే ఎన్నికల్లో ప్రజలు తిప్పికొట్టడం ఖాయమని అన్నారు. ఆ పార్టీల వారికి జగన్ అంటే భయం, అందుకే ఒంటరిగా పోటీకి రాలేక కలగూరగంప పార్టీలతో జతకట్టి పోటీ చేస్తున్నాయని విమర్శించారు. ఎన్ని పార్టీలు పొత్తు పెట్టుకున్నా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. కార్యక్రమంలో పార్టీ వార్డు అధ్యక్షుడు శ్రీనివాసరాజు, క్లస్టర్ అధ్యక్షుడు అంగ రామ్‌ప్రసాద్, కోటా కృష్ణ, వరహాలు, బర్రి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

- 60, 61 వార్డులకు చెందిన పలువురు యువకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. జనతాకాలనీలోవేదిక వద్ద పార్టీలో చేరిన వారికి ఆడారి ఆనంద్‌కుమార్ పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో 60వ వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్, జీవీఎస్ఎన్.రాజు, హనుమంతరావు, ఆడారి అప్పారావు, దాడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రోల్ మోడల్‌గా 52వ వార్డు

- కోట్ల రూపాయలతో మౌలిక వసతుల కల్పన
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆనంద్ కుమార్
- రూ.7 కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్న ఆనంద్ కుమార్

విశాఖ విద్య: నియోజకవర్గంలో 52వ వార్డు రోల్‌మోడల్‌గా నిలవనుందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ అన్నారు. వార్డు పరిధిలోని పాత కరాస, కొత్త కరాస, గౌరీ నగర్ ప్రాంతాల్లో రూ.7 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆడారి మాట్లాడుతూ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చొరవ తీసుకొని, అటు అధికారులు, ఇటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేస్తుండటం అభినందనీయమన్నారు. నియోజవకర్గంలోని అన్ని వార్డులను ఇదే మాదిరి సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేలా తన వంతు కృషి చేస్తానన్నారు. ప్రజానీకం మౌలిక అవసరాలు తీర్చేలా జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తోందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న జగన్ మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చూసుకునేలా ప్రతీ ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బీఎస్.కృష్ణ, పార్టీ నాయకులు జియ్యాని మారుతి, జియ్యాని విజయ్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్లు



విద్యార్థులకు హాల్ టికెట్లు, సామగ్రి పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

కంచరపాలెం: కంచరపాలెం ఆర్పీ పేట జీవీఎంసీ ఉన్నత పాఠశాలలో బుధవారం టెన్త్ విద్యార్థులకు హాల్ టికెట్లు, పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు మనసును ప్రశాంతంగా ఉంచుకుని పదో తరగతి పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ఉన్న సమయాన్ని వృథా చేయకుండా శ్రద్ధగా చదువుకోవాలన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించి ఉజ్వల భవిష్యత్‌కు మంచి పునాది వేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పేరెంట్ కమిటీ చైర్మన్ మళ్ల రమేష్‌గౌరీ, ఉపాధ్యాయులు కురచా సత్యనారాయణ, చంద్రశేఖర్, పెద్దాడ వెంకటేశ్వరరావు, జగన్నాథం, బి.పరమేశ్వరరావు, ఉషారాణి, హరిహరనాథ్, గంటాడ ఆనంద్, నిర్మల, శిరీష, పి.గీతా, ఉమాసత్యవేణి, ఉషాకిరణ్, రామ్‌ప్రసాద్, జయలక్ష్మి, సావిత్రి, వెంకటరమణ, జి.వి.రమణ పాల్గొన్నారు.

చూసొద్దాం రండి

- ఎన్ఏడీలో ఎన్ఎస్‌టీఎల్ ప్రదర్శనశాల
- విజ్ఞానాన్ని పంచుతున్న 'ట్రిడెంట్'



రాకెట్



యుద్ధ ట్యాంకర్



ఎన్ఎస్‌టీఎల్ గేటు ఎదురుగా ఏర్పాటు చేసిన ట్రిడెంట్



ముందుభాగంలో ఎన్ఎస్‌టీఎల్ లోగో



డీఆర్‌డీవో లోగో

విశాఖ విద్య: ఎన్ఏడీ సెంటర్‌లోని ఎన్ఎస్‌టీఎల్ గేటు ఎదురుగా ఏర్పాటు చేసిన యుద్ధ పరికరాల ప్రదర్శనశాల విజ్ఞానాన్ని పంచుతోంది. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని డిఫెన్స్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్(డీఆర్‌డీవో) కు అనుసంధానంగా ఎన్ఏడీ వద్ద ఉన్న ఎన్ఎస్‌టీఎల్ ఆధ్వర్యంలో ప్రజోపయోగకరమైన కార్యక్రమాల్లో భాగంగా 'ట్రిడెంట్'ను రూపొందించారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రారంభించిన దీనిని చూసేందుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. డీఆర్‌డీవో, ఎన్ఎస్‌టీఎల్ ఆధ్వర్యంలో తయారు చేసే ఆధునాతన యుద్ధ పరికరాల నమూనాలను ప్రదర్శన శాలలో ఏర్పాటు చేశారు. సైన్స్, సాంకేతిక రంగాల్లో ప్రయోగాలకు సిద్ధమవుతున్న భావి సైంటిస్టులు, విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సందర్శించే అవకాశాన్ని కల్పించారు. యుద్ధ నౌక, యుద్ధ విమానం, వాయు, జలంతర్గామిలో ఉపయోగించే రాకెట్లు ఇలా వివిధ రకాల యుద్ధ పరికరాల నమూనాలు చూడముచ్చటగా ఉన్నాయి. 'ట్రిడెంట్' పేరుతో ఏర్పాటు చేసిన దీన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ఎన్ఎస్‌టీఎల్ యాజమాన్యం చర్యలు తీసుకుంటోంది. చుట్టూ కంచెతో పాటు ఆహ్లాదకర వాతావరణం ఉండేలా గ్రీనరీ పెంచుతున్నారు. బహిరంగ ప్రదేశంలో ఏర్పాటు చేయడంతో అటుగా వచ్చే ప్రతి ఒక్కరూ ఎంతో ఆసక్తిగా తిలకిస్తున్నారు.



షిప్



యుద్ధ విమానం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో విశాఖపట్నం
G.O.P. No. 3/2024

Between
Duvurula Anuradha,
R/o D.No. 4-87, SC Colony, Baji Junction,
Gopalapatnam, Visakhapatnam-27 ... Petitioner

And
Naval Armament Depot, Rep. by its
Chief General Manager, Visakhapatnam.
... Respondent

జనరల్ నోటీసు

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, ఇందలి విశలాంగురాలు అయిన వంకర ఉమాదేవి (Mentally Retarded Person) గారి తండ్రి గారు లేటు వంకర సూరిరాజు గారి మరణానంతరం ఇతని భార్య అయిన వంకర లేటు అచ్చియ్యమ్మ గారు పెన్షన్ తీసుకొనే వారు ఈమె మరణానంతరము చీఫ్ జనరల్ మేనేజర్, నేవల్ ఆర్మమెంట్ డిపో (NAD) విశాఖపట్నం. వారి వద్ద నుండి రావలసిన ఫ్యామిలీ పెన్షన్ రాబట్టు నిమిత్తం ఇందలి పిటీషనర్ దువ్వురుల అనురాధ వంకర ఉమాదేవికి మేనకోడలు (Cousin Brother's Daughter) అయినందున వంకర ఉమాదేవికి గార్డియన్‌గా ఉండుటకు అనుమతిని ఇవ్వవలసినదిగా ఈ పిటీషన్ దాఖలు చేయడమైనది. ఎవరికి అయినా ఏ రకమైన అభ్యంతరములు ఆక్షేపణలు ఉన్నచో పై కోర్టు వారికి తే. 28-03-2024 దీన ఉదయం 10:30 సీలకు హాజరు అయిన వారు వారి అభ్యంతరములు ఉన్నచో స్వయంగా గాని వకీలు ద్వారా గాని వారి అభ్యంతరములు తెలుపగలరని కోరుచున్నాము. ఎటువంటి ఆక్షేపణలు లేనియెడల కోర్టువారు దువ్వురుల అనురాధను వంకర ఉమాదేవి గారికి గార్డియన్‌గా నియమించెదరు.

N.S.CHANDRA SEKHAR, Advocate
D.No. 3-150/1, SC Colony, Baji Junction,
Gopalapatnam, Visakhapatnam. Cell: 9247273521

విశాఖ నుంచి కేఏ పాల్‌ను పార్లమెంట్‌కు పంపుదాం

సినీ నటుడు బాబూమోహన్



మీడియాతో మాట్లాడుతున్న బాబూమోహన్

తాటిచెట్లపాలెం: విశాఖపట్నం నుంచి కేఏ పాల్‌ను పార్లమెంట్‌కు పంపి.. జిల్లా, రాష్ట్ర, దేశ సమస్యలపై ప్రశ్నించే అవకాశం కల్పిద్దామని మాజీ ఎమ్మెల్యే, సినీ నటుడు బాబూమోహన్ పిలుపునిచ్చారు. రైల్వే న్యూకాలనీలోని ప్రజాశాంతి పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేఏ పాల్, ఆయన అన్న డేవిడ్‌రాజులతో తనకు 30 ఏళ్ల నుంచి అనుబంధం ఉందని, ఈ ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ తరఫున ప్రచారం చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. తనను కాకినాడ లేదా గాజువాకల నుంచి పోటీ చేయమని కేఏ పాల్ కోరారని, తాను అందుకు సిద్ధంగా లేనని తెలియజేశానన్నారు. బీజేపీ తనను మోసం చేసిందని, ఆ ఘటనతో ఇక ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాకూడదని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. కేఏ పాల్‌కు ప్రపంచ దేశాధినేతలతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. త్వరలోనే పార్టీ విధివిధానాలు, అభ్యర్థుల ఎంపిక పూర్తవుతుందని, ఇది ప్రారంభం మాత్రమేనన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీల పొత్తు ఎన్నాళ్ల నుంచో నడుస్తోందని, ఇప్పుడది బహిర్గతమైందని చెప్పారు.